ఏకాదశికి ఏక్‌దం ఏర్పాట్లు

- ముక్కోటి భక్తజనులు మెచ్చేలా పనులు
- రూ.1.20 కోట్ల వ్యయంతో భద్రాచలం, పర్ణశాలలో ఏర్పాట్లు
- 4,200 టికెట్లు విక్రయించేందుకు చర్యలు
- సామాన్య భక్తుల కోసం ఉచిత వసతి సౌకర్యాలు
- 'నమస్తే'తో భద్రాచలం దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి

భద్రాచలం, డిసెంబర్ 12 : 'భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాం. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా.. అందరూ స్వామివారి కార్యక్రమాలను తిలకించేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం' అని దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి 'నమస్తే'కు మంగళవారం తెలిపారు. రూ.1.20 కోట్ల వ్యయంతో వైకుంఠ ఏకాదశికి భద్రాచలం, పర్ణశాలలో ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

నమస్తే : భక్తుల కోసం ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?

ఈవో : నవంబర్ 22వ తేదీ నుంచి భక్తుల కోసం ఆన్‌లైన్‌లో టికెట్లను అందుబాటులో ఉంచాం. మొత్తం ఏడు సెక్టార్లుగా ఏర్పాటు చేశాం. 4,200 టికెట్లు విక్రయించేందుకు చర్యలు చేపట్టాం. ఆఫ్‌లైన్‌లో కూడా టికెట్లు విక్రయిస్తున్నాం. ఆన్‌లైన్‌లో టికెట్లు కొనుగోలు చేసిన వారికి తానీషా కల్యాణ మండపం వద్ద, రామాలయం దగ్గర ఉన్న ఆటోస్టాండ్ వద్ద కౌంటర్ ఏర్పాటు చేసి సెక్టార్లలోకి వెళ్లేందుకు టికెట్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నాం. 17,468 చదరపు అడుగుల్లో వెదురు తడికలతో, చాందినీ వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరణలు చేపట్టాం. భారీగా తరలివచ్చే సామాన్య భక్తుల కోసం ఉచిత వసతి సౌకర్యాలు కల్పిస్తున్నాం. వారి కోసం 46,332 చదరపు అడుగుల్లో తాత్కాలిక వసతి ఏర్పాటు చేశాం. 10X20 సైజు ఎల్‌ఈడీ స్క్రీన్స్‌తో ఒక మొబైల్ ఎల్‌ఈడీ వ్యాన్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నాం.

నమస్తే : భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని ఎన్ని లడ్డూలు తయారు చేస్తున్నారు?

ఈవో : ఈసారి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నది. రద్దీకి అనుగుణంగా 2 లక్షల లడ్డూలను తయారు చేస్తున్నాం. భక్తులు ఇబ్బంది పడకుండా ఏడు లడ్డూ కౌంటర్లు ఏర్పాటు చేయనున్నాం. నందిని రెసిడెన్సీ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో లడ్డూ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఏర్పాట్లు ఘనంగా ఉండాలని

నమస్తే : ఆహ్వాన పత్రికలు అందజేయడం పూర్తయిందా?

ఈవో : ఆహ్వాన పత్రికలు మంత్రులు, కొద్ది మంది ఎమ్మెల్యేలకు మాత్రం అందజేశాం. ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇంకా దొరకలేదు. త్వరలోనే అపాయింట్‌మెంట్ తీసుకొని మరోసారి హైదరాబాద్ వెళ్లి అందజేస్తాం. కలెక్టర్‌కు ఆహ్వాన పత్రికను అందజేశాం. ఇంకా ఎస్పీకి ఇవ్వాల్సి ఉంది. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు, తాజా మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు అందజేశాం.

గతంలో కంటే అన్నింటికీ అధికంగా వెచ్చిస్తున్నాం. తెప్పోత్సవం రోజున మిరుమిట్లు గొలిపే పటాకులు కాల్చనున్నాం. పటాకులను రూ.6లక్షలు వెచ్చించి తెప్పిస్తున్నాం.

నమస్తే : ఏర్పాట్లు ఎంతవరకు వచ్చాయి?

ఈవో : ఏర్పాట్లన్నీ 75 శాతం పూర్తయ్యాయి. స్వాగత ద్వారాలు, లైటింగ్, రంగులు, పండాల్స్, చలువ పందిళ్ల ఇలా అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. తెప్పోత్సవంలో హంస వాహనంపై ఎక్కే వారికి ప్రత్యేక పాస్‌లు జారీ చేయాలన్నారు. భక్తులు ఇబ్బంది పడకుండా సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని డీపీఆర్వో శ్రీనివాస్‌ను ఆదేశించారు. తొమ్మిది ప్రదేశాల్లో సమాచార కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. టికెట్లు కొనుగోలు చేసిన వారు ఇబ్బందులు పడుతున్నారని, వీవీపాలేం వెంట వచ్చేవారిని అనుమతించొద్దని సూచించారు. ఈసారి ఇతర జిల్లాల నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డీఎం రామారావును ఆదేశించారు. భద్రాచలం వచ్చిన భక్తులు పర్ణశాలను కూడా దర్శిస్తారని, ప్రతి పనిమిషాలకు ఒక బస్సును నడపాలని చెప్పారు. బస్టాండ్, మూత్రశాలలు, మరుగుదొడ్లను ప్రతి రెండు గంటలకు ఓమారు సిబ్బందితో క్లీన్ చేయించాలన్నారు. అధ్యయన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక డాక్టర్లు, అంబులెన్సులను ఏర్పాటు చేయాలని డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శిరీషను ఆదేశించగా.. 25 మంది డాక్టర్లు, 85 మంది పారా మెడికల్ సిబ్బందిని, భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో 10 పడకలను సిద్ధంగా ఉంచామన్నారు. సమావేశంలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదనరాజు, డీఆర్వో రవీంద్రనాథ్, దేవస్థాన ఈఓ ఎల్.రమాదేవి, ఆర్డీఓ మంగీలాల్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రాకపోవడంతో ఆకడికే హోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం తెప్పోత్సవం జరిగే గోదావరి తీరాన్ని, హంస వాహనం ఎక్కించే దుకు ఏర్పాటు చేస్తున్న ర్యాంప్‌ను పరిశీలించారు.

పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- సెక్టార్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు
- గోదావరి తీరం వద్ద బారికేడ్లు పెట్టాలి
- సమీక్షలో కలెక్టర్ ప్రియాంక అల

గోదావరి తీరంలో తెప్పోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రియాంక అల

భద్రాచలం, డిసెంబర్ 12 : ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలకు భద్రాచలం వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, సెక్టార్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం భద్రాచలం సబ్ కలెక్టర్ సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 22న జరిగే తెప్పోత్సవం, 23న నిర్వహించే ఉత్తర ద్వార దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకూడదన్నారు. వివిధ శాఖలకు అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. గోదావరి తీరం వద్ద బారికేడింగ్ ఏర్పాటుతోపాటు లోనుల తెలిపేలా హెచ్చరిక బోర్డులు, గజ ఈతగాళ్లను, నాటు పడవలను ఏర్పాటు చేయాలని సూచించారు. తెప్పోత్సవం సమయంలో పటాకులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దీనిని అగ్నిమాపక శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. పట్టణంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టేందుకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలని ఎస్పీడీసీఎల్ డీఈ జీవన్‌కుమార్‌కు తెలిపారు. వీవీఐపీల వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు గురించి సీఐ నాగరాజ్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ 22, 23 తేదీల్లో మద్యం, మాంసం విక్రయాలను నిలిపివేయాలని, ఆర్డీవో, ఏఎస్పీ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని సూచించారు. తెప్పోత్సవంలో భద్రాచలం, పర్ణశాలలో ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

- నేటి నుంచి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు
- తొలిరోజు మత్స్యావతారంలో దర్శనమివ్వనున్న రామయ్య

ఇల వైకుంఠపురంగా భద్రాద్రి

భద్రాచలం, డిసెంబర్ 12 : భద్రాచలంలో ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు బుధవారం ప్రారంభం కానున్నాయి. తొలుత పగల్‌పత్తు ఉత్సవాల్లో భాగంగా భద్రాద్రి రామయ్య మత్స్యావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇప్పటికే భద్రాచలం పట్టణం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆలయ ప్రాంగణం, మిథిలా ప్రాంగణంలో చాందినీ వస్త్రాలతో షామియానాలు, వెదురు తడికలతో పందిళ్లు వేశారు. గోపురానికి, ఆలయం చుట్టూ రంగురంగుల విద్యుత్ దీపాలను అమర్చగా ఇల వైకుంఠపురంగా పట్టణం మారిపోయింది. అధ్యయనోత్సవాల్లో భాగంగా నిత్య కల్యాణాన్ని బుధవారం నుంచి 23 వరకు(పది రోజులపాటు) నిలిపివేస్తున్నారు. ఈ నెల 22న సీతారాములు జలవిహారం చేయనున్నారు. 23న భక్తులంతా ఆసక్తిగా ఎదురుచూసే వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే స్వామివారు వేంచేసే మిథిలా స్టేడియంలో భక్తుల కోసం మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 11 గంటల వరకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. సంగీతం, హరిపురాడి నృత్యాలు, హరికథ, నాటకాలు.. ఇలా ఎన్నో కార్యక్రమాలు భక్తులను అలరించేందుకు సిద్ధంగా ఉన్నాయి.

మత్స్యావతారంలో దర్శనమివ్వనున్న రాములోరు..

అధ్యయనోత్సవాల సందర్భంగా దశవతారాల్లో భాగంగా బుధవారం భద్రాద్రి రామయ్య తొలుత మత్స్యావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రళయకాలమున నిద్రలో ఉన్న బ్రహ్మ వద్ద వేదాలను అపహరించి సముద్రంలో దాగున్న సోమాసురుడనే దానవుడిని వధించి, తిరిగి ఆ వేదాలను బ్రహ్మకు అప్పగించేందుకు శ్రీమహా విష్ణువు మత్స్యావతారాన్ని ధరించారు. అలాగే కల్పాంతంలో సప్త రుషులు మనువు సృష్టికి సంబంధించిన బీజాధారాలున్న నావను తన కొమ్ముకు కట్టుకొని ప్రళయం నుంచి సమస్త లోకాన్ని కాపాడిన సందర్భంలో శ్రీమన్నారాయణుడు మత్స్యావతారం ధరించినట్లుగా పురాణాల వల్ల తెలుస్తోంది.

పర్ణశాలలో ముక్కోటి ఏర్పాట్ల పరిశీలన

పర్ణశాల, డిసెంబర్ 12 : పర్ణశాలలో ఈ నెల 22, 23 తేదీల్లో జరిగే ముక్కోటి ఏకాదశి వేడుకలు ఏర్పాట్లను కలెక్టర్ ప్రియాంక అల మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ముందుగా తెప్పోత్సవం జరిగే ప్రాంతాన్ని పరిశీలించి నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడారు. గోదావరి నదిలో జరిగే తెప్పోత్సవ కార్యక్రమానికి భారీస్థాయిలో భక్తులు వస్తారని, వారికి ఇబ్బందులు కలగకుండా ఏర్పా ట్లు చేయాలని సూచించారు. భక్తులు నదిలోకి దిగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. రేవు వద్ద విద్యుత్ దీపాలు, భక్తుల కోసం మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, స్నానిక హోటళ్లలో ఆహార పదార్థాలను ప్రతీ రోజు తనిఖీ చేయించాలన్నారు. భక్తులు స్వచ్ఛమైన భగీరథ నీరు అందిస్తున్నామని సంబంధిత శాఖ అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం ఆలయ

పర్ణశాల రామాలయంలో ఉత్తర ద్వార దర్శనం జరిగే ప్రాంతంలో దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక ఆల

మట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించి ప్రధాన మార్గంలో ఆలయానికి అడ్డుగా ఉ న్న షాపులను తొలగించాలని అధికారులకు సూచి చారు. ఆలయంలో జరిగిన ఏర్పాట్లపై దేవాదా యశాఖ అధికారులతో సమీక్షించారు. ఆలయ అధికారులు, అర్చకులు కలెక్టర్‌ను ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పంచమదిని దర్శించి ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఉత్తర ద్వార దర్శనం జరిగే ప్రాంతాన్ని పరిశీలించి పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో మంగీలాల్, విద్యుత్ శాఖ డీఈ జీవన్‌కుమార్, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, డీఎంహెచ్‌వో శిరీష, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ ఏసుబాబు, సీఐ రమేశ్, దేవాదాయ శాఖ ఏఈవో భవాని రామకృష్ణ, డీసీవో లక్ష్మీకుమారాంబ, తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎంపీడీవో ముత్యాలరావు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మీ, ఏవో నవీన్‌తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కడుపులో పెట్టుకొని కాపాడుకున్నరు..

స్వరాష్ట్రంలోనే సింగరేణికి పునర్వైభవం

- నష్టాలు, కష్టాలు తగ్గాయంటున్న కార్మికులు
- కారుణ్య నియామకాలు, ఇండ్లకు లోన్లు
- హామీలన్నీ నెరవేర్చి ఆదుకున్నరు..
- సంస్థను, కార్మిక కుటుంబాలను ఆదుకున్నది కేసీఆరే
- ఈ నెల 27న సింగరేణి ఎన్నికల నేపథ్యంలో కార్మికుల 'అసలు ముచ్చట' ఇదే..

కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 12 : బొగ్గుబాయి పని అంటేనే గజ్జల మణకార్చిన పరిస్థితి గతంలో ఉండేది. భూగర్భ గనుల్లో లోసీమ్‌లో డ్యూటీ చేసేందుకు పోతే తిరిగి రావాలని దేవుడిని మొక్కుకొని పోయేటోళ్లు. దినదిన గండంగా భయపడుతూ భిక్కుభిక్కుమంటూ పని చేసేటోళ్లు. భూ గర్భగనుల్లో చిన్నగా ఉన్న రంధ్రాల్లోకి వంగిపోయి బొగ్గును తవ్వుకొని తట్టలతో నెత్తిమీద పెట్టుకొని బయటికి తెచ్చి పోయాలంటే దుఃఖం వచ్చేది. ప్రకృతికి విరుద్ధంగా భూగర్భంలో రెండున్నర కిలోమీటర్లు లోపలికి నడిచిపోయి, రెండున్నర కిలోమీటర్లు తిరిగి రావడానికే సగం శక్తి వృథా అయ్యేది. కార్మికుల భద్రత అందని ద్రాక్షగా ఉండేది.

స్వరాష్ట్రంలో సరికొత్త వెలుగులు..

తెలంగాణ వచ్చాక గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో ప్రభుత్వ ప్రోత్సాహంతో సింగరేణి సంస్థ ఎన్నో విజయాలు సాధించింది. ఉమ్మడి పాలనలో నష్టాల్లో ఉన్న సంస్థ ఇప్పుడు లాభాలు చూస్తున్నది. బొగ్గు ఉత్పత్తితోపాటు కార్మికుల సంక్షేమంలోనూ దూసుకుపోతున్నది. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు సింగరేణి కార్మికుల దశ, దిశను మార్చాయి. కార్మికులకు సంస్థ లాభాల్లో అత్యధిక లాభాలు వచ్చాయి. పని విధానం మెరుగుపడింది. భూగర్భ గనుల్లో ప్రమాదకర మైన ప్రదేశాల్లో ఒక పూడు మనిషి చేసే పని ఇప్పుడు మిషనరీ చేస్తున్నది. గనుల్లోకి నడిచివెళ్లే అక్కర లేకుండా మ్యాన్‌రైడింగ్ వచ్చింది. కార్మికులకు భద్రత పెరిగింది. బ్లాస్టింగ్ పద్ధతులు మారాయి.

సులభతరమైన పని విధానాలు వచ్చాయని కార్మికులు చెబుతున్నారు. గడిచిన పదేండ్లలో తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయాలతో సంస్థకు నష్టాలు తప్పినయ్. కష్టాలు తప్పినయ్ అంటూ కార్మికుల కడుపులోని 'అసలు ముచ్చట' చెప్తున్నరు. ఎస్సార్పీ-3 మైన్‌పై కార్మికుల ముచ్చట వారి మాటల్లోనే..

ముచ్చటించుకుంటున్న సింగరేణి కార్మికులు

నర్సింగారావు, ట్రామర్

అవునవును.. కార్మికుల కష్టాలు తెలిసిన వ్యక్తి. ఉద్యమంలో కార్మికుల పోరాటాన్ని, తెగింపు చూసిన కేసీఆర్ సీఎం అయ్యాకే సింగరేణి బతుకు మారింది. ప్రతి ఏటా కార్మికులకు లాభాల వాటా పెంచి ఇస్తున్నరు. ఈ ఏడాది 32 శాతం ఇచ్చింది. 2000 సంవత్సరం నుంచి లాభాల వాటా 10శాతంతో ఇవ్వడంతోని మొదలుపెట్టింద్రు. గప్పుడున్న ప్రభుత్వాలు పెద్దగ పెంచలే. 2014 వచ్చినంక ఇచ్చింది 16శాతమే. కానీ తెలంగాణ వచ్చినంక 2014 నుంచి 2023 వరకు తొమ్మిదేళ్లలో 32 శాతానికి లాభాల వాటా తీసుకుపోయిండ్రు. సంస్థ కష్టాల్లో ఉన్నా, లాభాలు తగ్గినా, పెరిగినా లాభాల వాటా ప్రతి ఏటా పెంచి ఇస్తుండడం చాలా సంతోషంగా ఉంది. దసరా, దీపావళికి ముందే లాభాల వాటా బ్యాంకుల వడుతున్నయ్. తక్కువల తక్కువ ఒక్కొక్కరికి రూ.వేల నుంచి రూ.మూడు లక్షల దాకా లాభాల వాట వచ్చింది. 2014కు ముందు రూ.20వేలు, రూ.30వేల కూడా రాకపోయేది. ఒక్కొక్కసారి రూ.10 వేలు కూడా వచ్చిన సందర్భాలున్నయ్. తెలంగాణ రాకుంటే గింతగనం వచ్చేటియి కాదు.

అవ్ నర్సింగ్ కాళ్.. లాభాల్లా వాటా ఇచ్చుడు ఒక్కటేనాసే.. కారుణ్య నియామకం ఇచ్చి నా బతుకును నిలబెట్టిండ్రు.. మా నాయన రిటైర్మెంట్ అయినంక ఆ నౌకరి నాకు రాదని బాధపడిన. గప్పటికే కాంగ్రెసోళ్లు కారుణ్య నియామకాలను తీసేసి 24 ఏండ్లు అయితుండే. నాకు రావాల్సిన నాన్న ఉద్యోగం ఆగిపోయి ఆఖరికి నేను డ్రైవర్ పనిలో చేరిన. తెలంగాణ వచ్చినంక 2016లో దరఖాస్తులు పెట్టుకొమ్మన్నరు. గప్పుడు అప్లయ్ చేస్తే 2020లో నాన్న వారసత్వ ఉద్యోగం నాకు వచ్చింది. ఎప్పుడో పదేళ్ల క్రితం రావాల్సిన నౌకరి నాకు 30 ఏండ్ల వయసు వచ్చినంక వచ్చే. కేసీఆర్ చలువతోనే నేను మా కుటుంబం సంతోషంగ బతుకుతున్నా. తెలంగాణ ప్రభుత్వం వచ్చినంక గీ నిర్ణయం తీసుకోకుంటే నాకు సింగరేణి నౌకరి వచ్చేది కాదు. సింగరేణిలో 12,500 మందికి కారుణ్య నియామకాలు ఇచ్చి, 2015 వరకు పెండింగ్‌లో ఉన్న 3,500 మందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత తెలంగాణ సర్కారుకే దక్కుతది.

షిరాజీపాషా, జనరల్ మజ్దూర్

దాసరి సదయ్య, ట్రామర్

అబ్బా పంచెప్పినవ్ కుమారు.. ఎన్ని జేసిండ్రు మన కోసం. గీ ప్రభుత్వంలో ఎవ్వలు ఊహించినవి కూడా చేసి చూపిచ్చిండ్రు. అంబేద్కర్ జయంతి, క్రిస్మస్, రంజాన్, సంక్రాంతికి పేహెచ్‌డీ(పెయిడ్ హాలీ డే) ఇస్తున్నరు. తెలంగాణ వచ్చినంక 2014 వరకు కంపెనీ రోల్స్‌లో ఉన్న ప్రతి కార్మికుడికీ తెలంగాణ ఇంక్రిమెంట్ ఇచ్చిండ్రు.. తెలంగాణ కంటే ముందే ప్రత్యేక రాష్ట్రాలు ఎన్నో ఏర్పడినయ్. కానీ.. అక్కడున్న బొగ్గ గనుల్లో వాళ్లు ఏం చేయలే.. మనతైతే ఇంక్రిమెంట్ వేసిండ్రు. 2011లో సకల జనుల సమ్మె చేసినం... 45 రోజులు పలుగు, పార పక్కన పెట్టి కొట్లాడినం... గా సమ్మె వీరియడ్కు కూడా జీతం ఇచ్చుడు ఒక మిరాకిల్ తెలుసా.. ఒకప్పుడు కార్మికులకు, వాళ్ల పిల్లలకు మాత్రమే కార్పొరేట్ వైద్య సదుపాయం ఉండే. ఇప్పుడు తల్లిదండ్రులను కూడా చేర్పించ్రుడు. కరెంట్ బిల్లులు మాఫీ చేసిండ్రు.. సంస్థ అధికారులతో సమానంగా మనకు ఏసీ బిల్ హాడా ఇస్తున్నరు. కార్మికులు సచ్చిపోతే రూ.25 లక్షల మ్యాలింగ్ గ్రాంట్ ఇస్తున్నరు. కోలిండియాలోనే ఎక్కడా లేని సంక్షేమం సింగరేణి కార్మికులకు అందిస్తున్న గొప్ప రాష్ట్రం ఒక్క తెలంగాణనే.. గనుల్లో ప్రాణాలే ఉండబట్టిగానే అయినయ్. నేనైతే బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం(టీబీజీకేఎస్)కే ఓటు గుద్దుతా.. కుల్లంకుల్లా చెప్తున్న. షిప్ టైం అయితాంది. ఇగ బాయిలకు పోదమ్ పాండ్రి..

వణదీప్, జనరల్ మజ్దూర్

నువ్వు జెప్పినట్లే

నేను ఉపాయం చేస్తున్న అన్న.. మొన్నీ మధ్య మట్టపోళ్ల ఇండ్లకు వచ్చినప్పుడు ఆడ కూడా ఇదే ముచ్చట వచ్చింది. కారుణ్య నియామకం కింద నాకు నౌకరి వచ్చింది. దిగపోయే లోపు సొంతిల్లు కట్టుకుంటా.. నా అసోంటోళ్లు ఎంతో మంది కారుణ్య నియామకం కింద వచ్చినోళ్లు.. ఇప్పుడు మంచిగ బతుకుతున్రు.. బీటెక్‌లు, ఎంటెక్‌లు, ఎంబీఏలు సదివి సాఫ్ట్‌వేర్ చేసినోళ్లు, మల్లీ నేషనల్ కంపెనీల్లో చేసినోళ్లు కూడా గప్పుడు వచ్చి కారుణ్య నియామకం చేరుతున్నరు. ఒకప్పుడు బాయిపని గింత ఈజీగా ఏడుండే.. మా నాన్న నేను చేరతా అన్నప్పుడు వొద్దు అన్నడు. గా పని నువ్వేడ జేస్తవ్ బిడ్డా.. తట్ట మోసుడు నీతోని కాదన్నడు. కానీ.. ఇప్పుడు తట్ట మోసుడు లేకపోయే.. మిషన్ ఎత్తిపోస్తున్నది గదా.. మిగిలిన పనులు పెద్ద రిస్క్ లేనివి అయ్యేసరికి అందరూ సింగరేణిలో పని ఎక్కాలనుకుంటున్నరు. తెలంగాణ వచ్చినంక బొగ్గుబాయి పని సులువైంది. కారుణ్య ఉద్యోగాలే గాకుండా.. సింగరేణి నౌకర్లలో గూడా 80 శాతం సింగరేణి ప్రాంతంలో ఉన్న యువతకే ఉద్యోగాలు కల్పించిండ్రు.

శ్రీ వాణి క్లినిక్స్,ల శుభారంభోత్సవం
గైనిక్ అండ్ ఇన్ఫర్టిలిటీ స్పెషలిస్ట్ ప్రారంభోత్సవం
జీవన్ హాస్పిటల్
ఎం.ఎస్./ ఆర్థోపెడిక్ సర్జన్ ప్రారంభం.
ఫోన్: 08743-232666, సెల్: 7075851666
ఎల్లారెడ్డిపేట
సిరిసిల్ల
వేములవాడ
చందుర్తి
కుమారి, చలువాది, రుద్రంగి, బోయినపల్లి